TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**01.02.2014**

**హైద్రాబాద్**

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **01.02.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **'రాజ్యాంగం 3వ అధికరణలోని వివిధ అంశాలు-పార్లమెంటులో చర్చించవలసిన అంశాలు'** అనే అంశంపై 107వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో వక్తలుగా సీనియర్ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ శ్రీ కె. ప్రతాప్‌రెడ్డి, మూవ్‌మెంట్ ఫర్ పీస్ అమడ్ జస్టిస్ ప్రెసిడెంట్, శ్రీ మౌలానా హమీద్ మహ్మద్‌ఖాన్, ఛీఫ్ ఎడిటర్ డా॥ గోకా శ్రీధర్, హైకోర్టు అడ్వకేట్ మరియు తెలంగాణ ప్రజా ఫ్రంట్ స్టేట్ సెక్రటరీ శ్రీ చిక్కుడు ప్రభాకర్, తెలంగాణ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఇంజనీర్ నీలం జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లుపై ఈ నెల 30వ తేదీన అసెంబ్లీలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ చర్చ ముగించింది. ఈ చర్చను పరిగణనలోకి తీసుకుమటూ బిల్లును యాక్టుగా మార్చే కార్యక్రమం పార్లమెంటులో జరగనుమదిఈ ఆర్టికల్-3 ప్రకారం రాష్ట్ర ఏర్పాటు పూర్తి హక్కులు పార్లమెంటుకు ఉన్నాయి. కాబట్టి ఏది ఏమైనా ఈ బిల్లు చట్టంగా మారుతుంది. ఈ చట్టంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వస్తుంది కానీ హైద్రాబాద్‌కు రావడంలేదు. ఉమ్మడి రాజధాని పేరుమీద హైద్రాబాద్‌కు స్వాతంత్ర్యం రాకుండా చేస్తున్నారు. షరతులు లేని తెలంగాణ రావాలి. దానికోసం పార్లమెంట్ సభ్యులు వత్తిడి చెయ్యాలి. లేకపోతే తెలంగాణ గుండె హైద్రాబాద్ సీమాంధ్రుల చేతుల్లో లేదా ఆధిపత్యంలో ఉంటుంది. ఈ బిల్లు యాక్టుగా మారడానికి సింపుల్ మెజార్టీ సరిపోతుంది. అని ఆర్టికల్-3 పేర్కొంది. కాబట్టి అతి త్వరలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటవుతుంది. ఆర్టికల్ 3 చాలా స్పష్టంగ ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు, ఆరోజు పార్లమెంట్ సభ్యులు ఎంతో దూర దృష్టితో ఆలోచించి రచిమచిన రాజ్యాంగం మనది. ఆర్టికల్ 365 ప్రకారం కూడా చాలా స్పష్టత ఉంది. భారత రాజ్యాంగం 'ఒక ఆర్గానిక్'లా దీన్ని అర్థం చేసుకోలేకపోవడం వ్యక్తులకు ఉన్న లోపం. భారత పార్లమెంట్ అనేది సుప్రీం. పార్లమెంటు తలచుకుంటె ఏదైనా సాధ్యమే. కాబట్టి ఆర్టికల్-3 ఇచ్చిన హక్కులు తెలంగాణ రాష్ట్రం చాలా స్పష్టంగా ఏర్పడుతుంది. ఆత్మగౌరవంతో కూడిన సంపూర్ణ తెలంగాణ కోసం పని చెయ్యాల్సిన అవసరం ఉంది. కాబట్టి తెలంగాణ రిసోర్స్ సెంటర్ నిర్వహించే టిఆర్‌సి-చర్చ కార్యక్రమం తెలంగాణ వచ్చిన తర్వాతకూడా తెలంగాణ పునర్నిర్మాణం కోసం జరగాలని కోరుకుంటున్నాం అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌సీ చైర్మన్ వేదకుమార్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రైల్వే జెఏసి సభ్యులు ముత్తయ్య, ఎమ్‌పిజె స్టేట్ సెక్రటరీ కాజా మొయినుద్దీన్, ఇంజనీర్ కె. ప్రభాకర్, రిటైర్డ్ సిఇ ఇంద్రసేనారెడ్డి, రిటైర్డ్ ఎసి రాంగోపాల్‌రావు, ఆర్టిస్ట్ శ్రీనివాస్, విద్యార్థి నాయకులు మంచు రమేష్, మాజీ శాసన సభ్యులు కొమ్మిడి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org